# వినాయక వ్రత కల్పము



www.andhrabulletin.com

ప్రార్థన

శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం ।
ప్రసన్నవదనం ధ్యాయేత్ సర్వవిఘ్నోపశాంతయే ॥

ఉ. తుండము నేకదంతము తోరపు బొజ్జయు వామహస్తమున్
మెండుగ మ్రోయుగజ్జెలును మెల్లని చూపులు మందహాసమున్
కొండక గొజ్జరూపమున కోరిన విద్యలకెల్ల నొజ్జయై
యుండెడి పార్వతీ తనయ యోయి గణాధిప నీకు మ్రొక్కెదన్

చం. తొలుత నవిఘ్నమస్తనుచు ధూర్జటి నందన నీకు మ్రొక్కెదన్
ఫలితము సేయమయ్య నిను ప్రార్థన జేసెద నేకదంత నా
వలపటి చేత ఘంటమున వాక్కున నెప్పెడు బాయకుండు మీ
తలపున నిన్ను వేడెదను దైవగణాధిప లోకనాయకా

క. తలచితినే గణనాధుని ! తలచితినే విఘ్నపతిని దలచిన పనిగా !
దలచితి నే హేరంబుని ! దలచితి నా విఘ్నములను తొలగించుటకున్

క. అటుకులు కొబ్బరి పలుకులు ! చిటిబెల్లము నానుబ్రాలు చెఱుకురసంబున్
నిటలాక్షునగ్ర సుతునకు ! వటుతరముగ విందు చేతు ప్రార్థింతు మదిన్.

శ్రీ గణనాయకాష్టకమ్

శ్లో॥ ఏకదంతం మహాకాయం తప్తకాంచన సన్నిభమ్ ।
లంబోదరం విశాలాక్షం వందేహం గణనాయకమ్ ॥

శ్లో॥ మౌంజీ కృష్ణాజినధరం నాగయజ్ఞోపవీతినమ్ ।
బాలేందుశకలం మౌళౌ వందేహం గణనాయకమ్ ॥

శ్లో॥ చిత్రరత్న విచిత్రాంగం చిత్రమాలా విభూషితమ్ ।
కామరూపధరం దేవం వందేహం గణనాయకమ్ ॥

శ్లో॥ గజవక్త్రం సురశ్రేష్ఠం కర్ణచామర భూషితమ్ ।
పాశాంకుశధరం దేవం వందేహం గణనాయకమ్ ॥

శ్లో॥ మూషకోత్తమమారుహ్య దేవాసుర మహాహవే ।
యోద్ధుకామంమహావీర్యం వందేహం గణనాయకమ్

శ్లో॥ యక్ష కిన్నెర గంధర్వ సిద్ధవిద్యాధరైస్సదా ।
స్తూయమానం మహాబాహుం వందేహం గణనాయకమ్ ॥

శ్లో॥ అంబికాహృదయానందం మాతృభి: పరివేష్టితం ।
భక్తప్రియం మదోన్మత్తం వందేహం గణనాయకమ్ ॥

శ్లో॥ సర్వవిఘ్నహారం దేవం సర్వవిఘ్న వివర్జితం ।
సర్వసిద్ధి ప్రదాతారం వందేహం గణనాయకమ్ ॥

ఫలశ్రుతి –

శ్లో॥ గణాష్టకమిదం పుణ్యం య: పఠేత్సతతం నర: ।
సిద్ధ్యంతి సర్వకార్యాణి విద్యావాన్ ధనవాన్భవేత్ ॥

ఇతి శ్రీ గణనాయకాష్టకం సంపూర్ణమ్..

www.andhrabulletin.com

ఆచమనం –

ఓం కేశవాయ స్వాహా,ఓం నారాయణాయ స్వాహా,ఓం మాధవాయ స్వాహ (అని 3సార్లు జలం పుచ్చుకోవాలి).

ఓం కేశవాయ నమ:, ఓం నారాయణాయ నమ:, ఓం మాధవాయ నమ:, ఓం గోవిందాయ నమ:,ఓం విష్ణవేనమ:,ఓం మధుసూదనాయ నమ:, ఓం త్రివిక్రమాయ నమ:, ఓం వామనాయ నమ:, ఓం శ్రీధరాయ నమ:, ఓం హృషీకేశాయ నమ:,ఓం పద్మనాభాయ నమ:,ఓం దామోదరాయ నమ:,ఓం సంకర్షణాయ నమ:,ఓం వాసుదేవాయ నమ:,ఓం ప్రద్యుమ్నాయ నమ:,ఓం అనిరుద్ధాయ నమ:,ఓం పురుషోత్తమాయ నమ:, ఓం అధోక్షజాయ నమ:, ఓం నరసింహాయ నమ:,ఓం అచ్యుతాయ నమ:,ఓం జనార్ధనాయ నమ:,ఓం ఉపేంద్రాయ నమ:,ఓం హరయే నమ:,ఓం శ్రీకృష్ణాయ నమ:

ఓం శ్రీకృష్ణ పర బ్రహ్మణే నమ:(అనుకుని కాసినన్ని నీళ్ళు తలపై చల్లుకోవాలి)

ఆత్మశుద్ధి –

శ్లో॥ అపవిత్రం పవిత్రోవా సర్వావస్థాంగ తోపివా । యస్మరేత్ పుండరీకాక్షం సబాహ్యాంభ్యంతర శ్శుచి: ॥

(ఈ మంత్రం జపించిన తరువాత చేతిలో కొన్ని నీళ్ళు తీసుకుని కింది మంత్రాన్ని పఠించాలి)

భూశుద్ధి –

శ్లో॥ తిష్టంతు భూతపిశాచా: యేతేభూమిభారకా: । ఏతేషామవిరోధేన బ్రహ్మ కర్మ సమారభే ॥

(తురువాత కొన్ని అక్షింతలు వాసన చూసి వెనకకు(కుడివైపు) జల్లుకొని ఈ మంత్రం జపించాలి)

కలశారాధనం –

నీటితో ఉన్న ఒక చెంబును తీసుకుని దానికి పసుపు రాసి, పసుపు, కుంకుమ బొట్లు పెట్టాలి. తరువాత ఆ పాత్రలో తమలపాకు,అక్షితలు వేసి ఆకలశాన్ని కుడి చేతితో మూసి ఉంచి ఇలా అనుకోవాలి.

పసుపు గణపతి పూజా ప్రారంభ:

కొన్ని అక్షింతలు పసుపు గణపతిపైచల్లి నమస్కరించవలెను.శ్రీమహాగణాధిపతయే నమ: ప్రాణప్రతిష్టాపన ముహూర్తోస్తు తథాస్తు

(ఈ క్రింది విధంగా జపిస్తూ గణనాయకుడికి నమస్కరించాలి)

శ్లో॥ సముఖ శ్చైకదంతశ్చ కపిలో గజకర్ణక:,లంబోదరశ్చవికటో విఘ్నరాజో వినాయక:, ధూమకేతు ర్గణాధ్యక్ష: ఫాలచంద్రో గజానన: వక్రతుండ శూర్పకర్ణో హేరంబో స్కంధపూర్వజ: ,షోడశైతాని నామాని య:పఠేచ్ఛృణుయాదపి విద్యారంభే వివాహేచ ప్రవేశే నిర్గమే తథా సంగ్రామే సర్వకార్యేషు విఘ్నస్తస్యనజాయతే.॥ ఓం శ్రీ మహాగణాధిపతియే నమ:ధ్యాయామి. ధ్యానం సమర్పయామి.ఆవాహయామి,ఆవాహం సమర్పయామి. (అని ఆనుకొని కొన్ని అక్షితలు పసుపు గణపతిపై వెయ్యాలి.) ఆసనం సమర్పయామి (పువ్వులను వుంచి కింది విధంగా అంటూ క్రింది భాగమున నీటిని చల్లవలెను.)– హస్తయో: అర్ఘ్యం సమర్పయామి,పాదయో పాద్యం సమర్పయామి, ఔపచారికస్నాం సమర్పయామి, స్నానాంతరం ఆచమనీయం సమర్పయామి. వస్త్రం సమర్పయామి (దూదితో చేసిన వస్త్రమును లేదా పుష్పాన్ని సమర్పించాలి), గంధాన్ సమర్పయామి(గంధాన్ని చల్లవలెను) గంధస్యోపరి అలంకరణార్ధం అక్షతాన్ సమర్పయామి,(అక్షతలు చల్లవలెను). పుష్పై: పూజయామి (పుష్పాలను ఉంచవలెను). తరువాత గణేషునిపై ఒక్కొ పుష్పాన్ని వేస్తూ ఈ క్రింది మంత్రములుతో అర్చించాలి.

ఓం సముఖాయ నమ:, ఓం వక్రతుండాయ నమ:, ఓం కపిలాయ నమ:, ఓం హేరంబాయ నమ:, ఓం ఏకదంతాయ నమ:, ఓం వికటాయ నమ:, ఓం గజకర్ణకాయ నమ:, ఓం గణాధిపాయ నమ:, ఓం లంబోదరాయ నమ:, ఓం గణాధ్యక్షాయ నమ:, ఓం విఘ్నరాజాయ నమ:,ఓం గజాననాయ నమ:,ఓం ధూమకేతవే నమ:, ఓం శూర్పకర్ణాయ నమ:, ఓం ఫాలచంద్రాయ నమ:, ఓం స్కందపూర్వజాయ నమ:,ఓం శ్రీ మహాగణాధిపతయే నమ:. నానావిధ పరిమళపత్ర పుష్పాణి సమర్పయామి.

ధూపం ధూపయామి (అగరపుల్లలను వెలిగించి స్వామికి ధూపం వెయ్యవలెను), దీపం దర్శయామి ( దీపమును వెలిగించవలెను),మధ్యే మధ్యే పానియం సమర్పయామి (నీటిని చల్లవలెను), ఆనంద కర్పూర నీరాజనం దర్శయామి (కర్పూరం వెలిగించవలెను),

శ్లో॥ వక్రతుండ మహాకాయ.కోటి సూర్య సమప్రభ, అవిఘ్నం కురుమేదేవ సర్వకార్యేషు సర్వదా ॥

మహాగణాధిపతియే నమ: అత్మప్రదక్షిణ నమస్కారాన్ సమర్పయామి, గణాధిపతి: సుప్రీత: సుప్రసన్నో వరదో భవతు, మమ ఇష్టకామ్యార్ధఫల సిద్ధ్యర్ధం గణాధిపతి ప్రసాదం శిరసా గృహ్ణామి. (గణపతి వద్దనుండి అక్షతలు తీసుకుని తలపై చల్లుకోవాలి)

## శ్రీ వర సిద్ధి వినాయక పూజా ప్రారంభ:

(క్రింది విధంగా అంటూ అక్షితలు స్వామిపై వేస్తూ నమస్కరించాలి)

ధ్యానం – శ్లో॥ భవసంచిత పాపౌఘవిధ్వంసన విచక్షణం । విఘ్నాంధకార భాస్వంతం విఘ్నరాజ మహంభజే ॥

శ్లో॥ ఏకదంతం శూర్పకర్ణం గజవక్త్రం చతుర్భుజం । పాశాంతుకుశధరం దేవం ధ్యాయేత్సిద్ధివినాయకం ॥

శ్లో॥ ఉత్తమం గణనాధస్యవ్రతం సంపత్కరం శుభం । భక్తాభీష్టంప్రదం తస్మాత్ ధ్యాయేత్తం విఘ్ననాయకం ॥

శ్లో॥ ధ్యాయేద్గజాననం దేవం తప్త కాంచన సన్నిభం । చతుర్భుజం మహాకాయం సర్వాభరణ భూషితం ॥

ఓం శ్రీ వరసిద్ధివినాయకాయ నమ: ధ్యాయామి,ధ్యానం సమర్పయామి..

(క్రింది విధంగా అంటూ అక్షితలు స్వామిపై వేస్తూ నమస్కరించాలి)

ఆవాహనం – శ్లో॥ అత్రాగచ్ఛ జగద్వంద్య సురరాజార్చితేశ్వర ఆనాధనాధ సర్వజ్ఞ,గౌరీగర్భసముద్భవ ॥

ఓం శ్రీ వరసిద్ధివినాయకాయ నమ: ఆవాహయామి,ఆవాహనం సమర్పయామి.

(క్రింది విధంగా అంటూ అక్షింతలు స్వామిపై వేస్తూ నమస్కరించాలి)

ఆసనం – శ్లో॥ మౌక్తికై: పుష్యరాగైశ్చ నానారత్నై ర్విరాజితం – రత్న సింహాసనం చారుప్రీత్యర్థం ప్రతిగృహ్యతాం ॥

ఓం శ్రీ వరసిద్ధి వినాయకాయ నమ: నవరత్న ఖచిత స్వర్ణసింహాసనార్ధం–హరిద్రాక్షతాన్ సమర్పయామి.

(కింది విధంగా అంటూ పుష్పముతో గణేషుని చేతులపై నీళ్ళు చల్లాలి)

అర్ఘ్యం – శో॥ గౌరీపుత్ర నమస్తేస్తు శంకరస్య ప్రియనందన– గృహాణార్ఘ్యం మయాదత్తం గంధపుష్పాక్షితైర్యుతం ॥

ఓం శ్రీ వరసిద్ధి వినాయకాయ నమ: హస్తయో: అర్ఘ్యం సమర్పయామి.

(కింది విధంగా అంటూ పుష్పముతో గణేషుని పాదాలపై నీళ్ళు చల్లాలి)

పాద్యం – శ్లో॥ గజవక్త్ర నమస్తేస్తు సర్వాభీష్టప్రదాయక– భక్త్యాపాద్యం మయాదత్తం గృహాణ ద్విరదానన ॥

ఓం శ్రీ వరసిద్ధి వినాయకాయ నమ: పాతయో: పాద్యం సమర్పయామి

(క్రింది విధంగా అంటూ పువ్వుతో నీరు చల్లవలెను)

ఆచమనీయం – శ్లో॥ అనాధనాధ సర్వజ్ఞ గీర్వాణ గణపూజిత– గృహాణాచమనం దేవ తుభ్యం దత్తం మయాప్రభో ॥

ఓం శ్రీ వరసిద్ధి వినాయకాయ నమ: ముఖే: శుద్ధ ఆచమనీయం సమర్పయామి.

(క్రింది విధంగా అంటూ ఆవుపాలు,పెరుగు,నెయ్యిలతో కూడిన మధుపర్కము ఉంచవలెను)

మధుపర్కం – శ్లో॥ దధిక్షీరసమాయుక్తం మధ్వాజ్యేన సమన్వితమ్ । మధుపర్కం గృహాణేదం గజవక్త్ర నమోస్తుతే ॥

ఓం శ్రీ వరసిద్ధి వినాయకాయ నమ: మధుపర్కం సమర్పయామి.

(కింది విధంగా అంటూ పుష్పముతో స్వామిపై పంచామృతాలు చల్లవలెను)

పంచామృతస్నానం – శ్లో॥ స్నానం పంచామృతైర్దేవ గృహాణ గణనాయక – అనాధనాధ సర్వజ్ఞ గీర్వాణగణ పూజిత ॥

శ్రీ వరసిద్ధి వినాయకాయ నమ: పంచామృత స్నానం సమర్పయామి

www.andhrabulletin.com

(ఈ క్రింది విధంగా అంటూ పుష్పంతో నీటిని రెండు సార్లు స్వామిపై చల్లాలి)

శుద్ధోదక స్నానం – శ్లో॥ గంగాది సర్వతీర్థేభ్యః అహృతైః అమలైర్జలైః। స్నానం కురుష్వ భగవన్నుమాపుత్ర నమోస్తుతే ॥

ఓం శ్రీ వరసిద్ధి వినాయకాయ నమః శుద్ధోదక స్నానం సమర్పయామి. స్నానాంతరం పునః శుద్ధాచమనీయం సమర్పయామి.

(క్రింది విధంగా అంటూ కొంచెం దూది పల్చగా చేసి స్వామిపై వెయ్యాలి.)

వస్త్రం – శ్లో॥ రక్తవస్త్రద్వయం చారు దేవయోగ్యంచ మంగళం –శుభప్రద గృహాణత్వం,లమ్బోదర హారాత్మజ ॥

శ్రీ వరసిద్ధి వినాయకాయ నమః వస్త్రయుగ్మం సమర్పయామి.

(కింది విధంగా అంటూ దూదితో చేసిన యజ్ఞోపవీతాన్ని స్వామికి వెయ్యాలి)

యజ్ఞోపవీతం – శ్లో॥ రాజితం బ్రహ్మ సూత్రంచ కాంచనం చోత్తరీయకం – గృహాణ దేవ సర్వజ్ఞభక్తానామిష్టదాయక ॥

ఓం శ్రీ వరసిద్ధి వినాయకాయ నమః యజ్ఞోపవీతం సమర్పయామి.

(కింది విధంగా అంటూ పువ్వుతో గంధాన్ని స్వామిపై వెయ్యాలి.)

గంధం– శ్లో॥ చందనాగరు కర్పూర కస్తూరీ కుంకుమాన్వితమ్ । విలేపనం సురశ్రేష్ఠం ప్రీత్యర్థం ప్రతిగృహ్యతాం ॥

శ్రీ వరసిద్ధి వినాయకాయ నమః దివ్య శ్రీ చందనం సమర్పయామి.

(కింది విధంగా అంటూ అక్షితలు స్వామిపై వెయ్యాలి)

అక్షింతలు – శ్లో॥ అక్షతాన్ ధవళాన్ దివ్యాన్ శాలీయాన్ తండులాన్ శుభాన్ । గృహాణ పరమానంద శంభుపుత్ర నమోస్తుతే॥

ఓం శ్రీ వరసిద్ధి వినాయకాయ నమః అలంకరణార్థం హరిద్రాక్షతాన్ సమర్పయామి.

(కింది విధంగా అంటూ పుష్పాలను స్వామిపై వెయ్యాలి)

పుష్పములు – శ్లో ॥ సుగంధాని సుపుష్పాణీ.జాజీకుంద ముఖానిచ – ఏకవింశతి పత్రాణి సంగృహాణ నమోస్తుతే ॥

ఓం శ్రీ వరసిద్ధి వినాయకాయ నమః పుష్పం సమర్పయామి

ఆధాంగ పూజ (కింది నామాలు చదువుతూ పత్ర,పుష్పాదులుతో స్వామి వారిని అర్చించవలెను)

| | | |
|---|---|---|
| ఓం గణేశాయ నమః | – పాదౌ పూజయామి | (పాదములు దగ్గర పూజించాలి) |
| ఓం ఏకదంతాయ నమః | – గుల్ఫౌ పూజయామి | (మడమలు దగ్గర పూజించాలి) |
| ఓం శూర్పకర్ణాయ నమః | – జానునీ పూజయామి | (మోకాళ్ళు దగ్గర పూజించాలి) |
| ఓం విఘ్నరాజాయ నమః | – జంఘే పూజయామి | (పిక్కలు దగ్గర పూజించాలి) |
| ఓం అఖువాహనాయ నమః | – ఊరూ పూజయామి | (తొడలు దగ్గర పూజించాలి ) |
| ఓం హేరంబాయ నమః | – కటిం పూజయామి | (పిఱుదులు దగ్గర పూజించాలి) |
| ఓం లంబోదరయ నమః | – ఉదరం పూజయామి | (పొట్ట దగ్గర పూజించాలి) |
| ఓం గణనాధాయ నమః | – నాభిం పూజయామి | (బొడ్డు దగ్గర పూజించాలి) |
| ఓం గణేశాయ నమః | – హృదయం పూజయామి | (రొమ్ము దగ్గర పూజించాలి) |
| ఓం స్థూలకంఠాయ నమః | – కంఠం పూజయామి | (కంఠం దగ్గర పూజించాలి) |
| ఓం స్కందాగ్రజాయ నమః | – స్కంధౌ పూజయామి | (భుజములు దగ్గర పూజించాలి) |
| ఓం పాశహస్తాయ నమః | – హస్తౌ పూజయామి | (చేతులు దగ్గర పూజించాలి) |
| ఓం గజవక్త్రాయ నమః | – వక్తం పూజయామి | (ముఖము దగ్గర పూజించాలి) |
| ఓం విఘ్నహంత్రే నమః | – నేత్రే పూజయామి | (కన్నుల దగ్గర పూజించాలి) |
| ఓం శూర్పకర్ణాయ నమః | – కర్ణౌ పూజయామి | (చెవులు దగ్గర పూజించాలి) |
| ఓం ఫాలచంద్రాయ నమః | – లలాటం పూజయామి | (నుదిటి దగ్గర పూజించాలి) |
| ఓం సర్వేశ్వరాయ నమః | – శిరః పూజయామి | (తల దగ్గర పూజించాలి) |

ఓం శ్రీ వరసిద్ధివినాయకాయ నమః – సర్వాణ్యంగాని పూజయామి (శరీరం మెత్తం పూజించాలి)

www.andhrabulletin.com

అథైకవింశతి పత్రపూజ (ఈ క్రింది నామాలు చదువుతూ 21 పత్రములతో స్వామిని పూజించాలి)

ఓం సుముఖాయ నమః: – మాచీ పత్రం పూజయామి (మాచీ పత్రితో పూజించాలి)

ఓం గణాధిపాయ నమః: – బృహతీ పత్రం పూజయామి (వాకుడ ఆకులతో పూజించాలి)

ఓం ఉమా పుత్రాయ నమః: – బిల్వ పత్రం పూజయామి (మారేడు ఆకులతో పూజించాలి)

ఓం గజాననాయ నమః: – దుర్వారయుగ్మం పూజయామి (గరికె ఆకులతో పూజించాలి)

ఓం హరసూనవే నమః: – దత్తూర పత్రం పూజయామి (ఉమ్మెత్త ఆకులతో పూజించాలి)

ఓం లంబోదరాయ నమః: – బదరీ పత్రం పూజయామి (రేగు ఆకులతో పూజించాలి)

ఓం గుహాగ్రజాయ నమః: – అపామార్గ పత్రం పూజయామి (ఉత్తరేణి ఆకులతో పూజించాలి)

ఓం గజకర్ణకాయ నమః: – తులసీ పత్రం పూజయామి (తులసి ఆకులతో పూజించాలి)

ఓం ఏకదంతాయ నమః: – చూత పత్రం పూజయామి (మామిడి ఆకులతో పూజించాలి)

ఓం వికటాయ నమః: – కరవీర పత్రం పూజయామి(గన్నేరు ఆకులతో పూజించాలి)

ఓం భిన్న దంతాయ నమః: – విష్ణాక్రాంత పత్రం పూజయామి (విష్ణాక్రాంత ఆకులతో పూజించాలి)

ఓం పటవే నమః: – దాడిమీ పత్రం పూజయామి (దానిమ్మ ఆకులతో పూజించాలి)

ఓం సర్వేశ్వరాయ నమః: – దేవదారు పత్రం పూజయామి (దేవదారు ఆకులతో పూజించాలి)

ఓం ఫాలచంద్రాయ నమః: – మరువక పత్రం పూజయామి (మరువము ఆకులతో పూజించాలి)

ఓం హేరంబాయ నమః: – సింధువార పత్రం పూజయామి (వావిలి ఆకులతో పూజించాలి)

ఓం శూర్పకర్ణాయ నమః: – జాజీ పత్రం పూజయామి (జాజి ఆకులతో పూజించాలి)

ఓం సూరాగ్రజాయ నమః: – గండకీ పత్రం పూజయామి ॥ (గండకి ఆకులతో పూజించాలి)

ఓం ఇభవక్త్రా నమః: – శమీ పత్రం పూజయామి ॥ (జమ్మి ఆకులతో పూజించాలి)

ఓం వినాయకాయ నమః: – అశ్వత్థ పత్రం పూజయామి ॥ (రావి ఆకులతో పూజించాలి)

ఓం సుర సేవితాయ నమః: – అర్జున పత్రం పూజయామి ॥ (మద్ది ఆకులతో పూజించాలి)

ఓం కపిలామ నమః: – అర్క పత్రం పూజయామి ॥ (జిల్లేడు ఆకులతో పూజించాలి)

ఓం శ్రీ గణేశ్వరాయ నమః: – ఏకవింశతి పత్రం పూజయామి ॥ (పూజించగా మిగిలిన ఆకులతో పూజించాలి)

శ్రీ వినాయక అష్టోత్తర శతనామావళి

గమనిక – ప్రతి నామం ముందు "ఓం" అని నామము చివర "నమః:" అని జపించవలెను.

| | | | |
|---|---|---|---|
| గజాననాయ | శివప్రియాయ | మంగళసుస్వరాయ | జీతమన్మథాయ |
| గణాధ్యక్షాయ | శీఘ్రకారిణే | ప్రమదాయ | ఐశ్వర్యకాణాయ |
| విఘ్నరాజాయ | శావ్వతామ | జ్యాయసే | సతతోత్థితాయ |
| వినాయకాయ | ఐల్వాన్వితాయ | యక్షకిన్నెర సేవితాయ | విష్వగ్దృశే |
| ద్వైబాతురాయ | బలోద్ధతాయ | గంగాసుతాయ | విశ్వరక్షావిధానకృతే |
| ద్విముఖాయ | భక్తనిధయే | గణాధీశాయ | కళ్యాణగురవే |
| ప్రముకాయ | భావగమ్యాయ | గంభీరనినదాయ | ఉన్మత్తవేషాయ |
| సుముఖాయ | భావాత్మజాయ | వటవే | పరజయినే |
| కృతినే | అగ్రగామినే | జ్యోతిషే | సమస్త జగదాధారాయ |
| సుప్రదీప్తాయ | మంత్రకృతే | అక్రాంతపదచిత్ప్రభవే | సర్వైశ్వర్యప్రదాయ |
| సుఖనిధయే | చమీకర ప్రభాయ | అభీష్టవరదాయ | శ్రీ విఘ్నేశ్వరాయ |

www.andhrabulletin.com

సరాధ్యక్షాయ
సురారిఘ్నాయ
మహాగణపతయే
మాన్యాయ
మహాకాలాయ
మహాబలాయా
హేరంబాయ
లంబజఠరాయ
హ్రస్వగ్రీవాయ
ప్రథమామ
ప్రాజ్ఞాయ
ప్రమోదాయ
మోదక ప్రియాయ
విఘ్నకర్త్రే
విఘ్నహంత్రే
విశ్వనేత్రే
విరాట్పతయే
శ్రీపతయే
వాక్పతయే
శృంగారిణే
ఆశ్రితవత్సలాయ

సర్వాయ
సర్వోపాస్యాయ
సర్వకర్త్రే
సర్వనేత్రే
సర్వసిద్ధిప్రదామ
సర్వసిద్ధయే
పంచహస్తాయ
పార్వతీనందనాయ
ప్రభవే
కుమారగురవే
కుంజరాసురభంజనాయ
కాంతిమతే
ధృతిమతే
కామినే
కపిత్థఫలప్రియాయ
బ్రహ్మచారిణే
బ్రహ్మరూపిణే
మహోదరాయ
మదోత్కటాయ
మహావీరాయ
మంత్రిణే

మంగళప్రదాయ
అవ్యక్తరూపాయ
పురాణపురుషాయ
పూష్ణే
పుష్కరోత్క్షిప్తవారణాయ
అగ్రగణ్యాయ
అగ్రపూజ్యాయ
అపాకృతపరాక్రమాయ
సత్యధర్మిణే
సఖ్యై
సారాయ
సరసాంబునిధయే
మహేశాయ
విశదాంగాయ
మణికికిణీ మేఖలాయ
సమస్తదేవతామూర్తయే
సహిష్ణవే
బ్రహ్మవిద్యాది దానభువే
జిష్ణవే
విష్ణుప్రియాయ
భక్తజీవితాయ

షోడశనామభి: పూజ (16 రకములైన పుష్పములతో పూజ)

ఓం సముఖాయ నమ:
ఓం ఏకదంతాయ నమ:
ఓం కపిలాయ నమ:
ఓం గజకర్ణాయ నమ:
ఓం లంబోదరాయ నమ:
ఓం వికటాయ నమ:
ఓం విఘ్నరాజాయ నమ:
ఓం గణాధిపాయ నమ:
ఓం ధూమకేతనే నమ:
ఓం వరసిద్ధి వినాయకాయ నమ:
షోడశనామ పూజాం సమర్పయామి..

ఓం గణాధ్యక్షాయ నమ:
ఓం ఫాలచంద్రాయ నమ:
ఓం గనారనాయ నమ:
ఓం వక్రతొండాయ నమ:
ఓం శూర్పకర్ణాయ నమ:
ఓం హేరంబాయ నమ:
ఓం స్కందపూర్వజాయ నమ:
ఓం సర్వ సిద్ధి ప్రదాయకాయ

www.andhrabulletin.com

## విఘ్నేశ్వరుని కథా ప్రారంభం

ఒక రోజు ధర్మరాజుతో శౌనకాది మహామునులందరూ కలసి సూతుడు దగ్గరికి వెళ్ళి సత్సంగ కాలక్షేపము చేయ తలచారు. అపుడు సూతుడు మిగతా మునులతో నేను ఈరోజు మీకు వినాయకుని పుట్టుక, చవితి రోజున చంద్రున్ని దర్శిస్తే కలేగే దోషం దాని నివారణోపాయములు వివరిస్తాను అని చెప్పడం మొదలు పెట్టాడు. శౌనకాది మహా మునులంతా శ్రద్దగా వింటున్నారు. పూర్వ కాలమున ఏనుగు రూపములో కల గజాసురుడు అనే రాక్షసుడు పరమ శివున్ని గురించి ఘోర తపస్సు చెయ్యడం ప్రారంభించాడు. అతని తపస్సుకు మెచ్చిన శివుడు గజాసురా నీకేమి వరము కావలెనో కోరుకో అని అనెను. అంత గజాసురుడు శివున్ని అనేక విధములుగా స్తుతించి. స్వామీ లోకాలన్నిటిలోనూ పూజించబడే మీరు నా ఉదరంలో ఇక నుండి నివాసము ఉండాలని వరమును కోరెను. భక్తుల కోర్కెలను ఎన్నడూ జవదాటని భోళా శంకరుడు వెంటనే గజా శురుని ఉదరంలోకి ప్రవేశించి నివాసముండ సాగెను.

కైలాసాములో పార్వతీ దేవి తన భర్త ఎటువెళ్లారో తెలియక అనేకచోట్ల వెతకడం మెదలు పెట్టెను. కొంత కాలానికి తన పతి గజాసురుడనే రాక్షసుడు ఉదరంలో ఉన్నాడని తెలుసుకొని తిరిగి తీసుకు వచ్చే మార్గము తెలియక భాదపడుతూ చివరికి విష్ణుమూర్తిని ప్రార్థించి జరిగినదంతా చెప్పి ఓ మహానుభావా పూర్వం భస్మాసురుడు భారి నుండి నా భర్తను రక్షిం చావు. ఇపుడు కూడా అలాగే తగు ఉపాయముతో రక్షించమని విలపించగా అంత శ్రీహరి పార్వతీ దేవిని అనునయించి నేనున్నాని అభయమిచ్చెను. అపుడు విష్ణుమూర్తి బ్రహ్మాది దేవతలతో చర్చించి చివరికి దీనికి గంగిరెద్దుల మేళమే సరి అయి నదనే ఆలోచనకు వచ్చి. శివుని వాహనమైన నందిని గంగిరెద్దుగా అలంకరించి, బ్రహ్మాది దేవతలు తలొక వాయిద్యములు పట్టుకోగా శ్రీహరి చిరు గంటలు, సన్నాయి పట్టుకొని మేళగాని వేషంలో గజాసుర సంహారానికి అతని రాజ్యము నందు ప్రవేశించి పలుచోట్ల జగన్మోహముగా ఆడించుచుండిరి. వీరి విశేషము విన్న గజాసురుడు వారిని పిలిపించి తన భవనము ఎదుట ఆడమనెను. బ్రహ్మాది దేవతలు వాయిద్యములు విశేషముకుతోడు శ్రీహరి చిత్ర విచిత్రములుగా గంగిరెద్దును అడించు చుండటంతో పరమానంద భరితుడైన గజాసురుడు మీకేమి కావాలో కొరుకొండి అని అనెను. అంత శ్రీహరి గజాసురున్ని సమీపించి ఓ రాజా ఇది శివుని వాహనమైన నంది. శివుడును కనుగొనడానికి అని వచ్చెను. కావున శివుని మాకివ్వుము అని పలికెను. అంత ఆ అసురుడు ఉలిక్కిపడి తన దగ్గరికి వచ్చినది రాక్షసాంతకుడగు శ్రీహరి అని గుర్తించి తనుకు ఇక మరణమే శరణ్యమని నిర్ధారణకు వచ్చి తన గర్భములో ఉన్న శివునిని నా శిరస్సుకు త్రిలోకములలో పూజలు జరగేలా చేసి తన చర్మమును నీవు ధరించవలెనని ప్రార్థించెను. భోళా శంకరుడు సరేనని వరమునిచ్చెను. అంత శ్రీహరి అనుమతితో నంది గజాసురిని తన కొమ్ములతో సంహరించెను. అపుడు శివుడు ఆ అసురుని గర్భమునుండి బయటకు వచ్చి విష్ణుమూర్తిని స్తుతించెను. బ్రహ్మాదులతో శ్రీహరి దుష్టులకు ఇటువంటి వరములు ఇవ్వరాదు ఒకవేళ ఇచ్చినచో పాముకు పాలు పోసి పెంచినట్లు అగునని ఉపదేశించి బ్రహ్మాది దేవతలకు వీడ్కోలు చెప్పి తాను వైకుంఠముకు బయలుదేరెను. శివుడు నందిని ఎక్కి కైలాసము కు వెళ్లెను.

## వినాయకుని జననము

కైలాసములో ఉన్న పార్వతి దేవతలు వల్ల తన భర్త వస్తున్నాడని విని సంతోషించి అభ్యంగనస్నానం చేసి తన శరీరము నుండి వచ్చిన నలుగు పిండితో ఒక బాలున్ని తయారు చేసి ప్రాణము పోసి,ద్వారము దగ్గర కాపలాగా ఉంచెను. స్నానాంతరం సర్వాభరణాలు అలంకరించుకుని తన పతి రాకకై ఎదురు చూడసాగెను. అంత పరమేశ్వరుడు నందిని అదిరోహించి వచ్చి లోపలికి వెళుచుండగా ద్వారందగ్గర ఉన్న బాలుకుడు అడ్డగించెను. దీనితో కోపావేశుడైన శివుడు తన త్రిశూలముతో అ బాలుని కంఠము తెంచి లోపలికి వెళ్ళెను.

www.andhrabulletin.com

పార్వతి లోపలికి వచ్చిన శివునికి పూజించి సాధరంగా లోపలికి తీసుకువెళ్ళెను. చాలా కాలం తరువాత కలుసుకున్న దంపతులిద్దరూ ప్రియసంభాషణములు ముచ్చటించు కుంటుండగా మద్యలో బాలుని మాట వచ్చి జరిగిన విషయము తెలుసుకుని తాను చేసిన పనికి శంకరుడు చింతించెను. అంత మహేశ్వరునికి తాను గజాసురునికిచ్చిన వరము గుర్తొచ్చి గజాసురిని తలను ఆబాలుడికి అతికించి ప్రాణము పోసి గజాననుడనే పేరు పెట్టెను. ఆ బాలుదుని పుత్ర వాత్యల్యముతో ఆది దంపతులరిద్దరూ అల్లారుముద్దుగా ై ఎంచుకొనసాగిరి . గజాననుడు కూడా భక్తి ప్రపత్తులతో తల్లి తండ్రులను సేవించు చుండెను. ఇతడు సులభముగా ఎక్కి తిరుగుటకు అనింద్యుడను ఒక ఎలుకను వాహనముగా చేసుకొనెను. కొన్ని రోజులకు పార్వతీ పరమేశ్వరులకు కుమార స్వామి జన్మించెను. ఇతడు మహా బలశాలి, కుమార స్వామి నెమలిని వాహనముగా చేసుకుని దేవతల సేనానాయకుడిగా ప్రఖ్యాతి గాంచెను.

## విఘ్నేశాధిపత్యము

ఒక రోజు దేవతలు, మునులు పరమ శివున్ని సేవించి, విఘ్నములకు ఒక అధిపతిగా ఒకరిని నియమించమని అడిగెను. అక్కడే ఉన్న కుమారస్వామి గజాననుడు మరుగుజ్జువాడు ,అసమర్ధుడు, కావున ఆ ఆధిపత్యము తనకిమ్మని తండ్రిని ప్రార్ధించెను. అపుడు శివుడు ఇద్దరినీ పిలిచి మీలో ఎవరు ముందుగా ముల్లోకములలోని నదులన్నిటిలో స్నానం చేసి నా దగ్గరకు వస్తారో వారికి ఈ ఆధిపత్యం ఇస్తానని చెప్పెను. ఇది వినగానే ఈ పరీక్షకు కుమార స్వామి నమ్మతించి తన వాహనమైన నెమలి మీద ఎక్కి వాయివేగంతో వెళ్ళెను. అక్కడే ఉన్న గజాననుడు తండ్రి దగ్గరకు వెళ్ళి వినంమ్రంగా నమస్కరించి తండ్రీ నా అసమర్ధత తెలిసి కూడా మీరు ఇట్లాంటి పరీక్ష ెఎట్టుట తగునా అని తగిన ఉపాయము చెప్పమని ప్రార్ధించెను. అంత శివుడు కరుణతో వత్సా ఒక్క సారి నారాయణ మంత్రాన్ని పఠించిన వారు మూడువందల కల్పాల కాలం పుణ్య నదులలో స్నానమాచరించిన ఫలం పొందుతారని చెప్పి పుత్రునకు ఆ మంత్రం ఉపదేశించెను. గజాననుడు తన తండ్రి ఉపదేశించిన మంత్రమును భక్తితో పఠిస్తూ కైలాసమలోనే ఉండెను.

నారాయణ మంత్ర ప్రభావము చేత తను ఏ నదిలో స్నానమాచరించుటకు వెళ్ళినా తన కంటే ముందుగా గజాననుడు అక్కడ ఉండటాన్ని గమనించిన కుమారస్వామి ఆశ్చర్యపడి కైలాసములో శివుని పక్కనే ఉన్న గజాననుకి నమస్కరించి తన తప్పును తెలుసుకొని ఈ ఆధిపత్యము తన అన్నగారికే ఇమ్మని తండ్రిని కోరెను. అంత పరమేశ్వరుడు భాద్రపద శుద్ధ చవితి నాడు గజానునికి విఘ్నాధిపత్యం ఇచ్చెను. దీంతో విఘ్నేశ్వరుడుకి భక్తులు కుడుములు, ఉండ్రాళ్ళు మెదలైనవి నైవేద్యంగా పెట్టగా వాటిని సంతోషంగా తిని కొన్ని తన వాహనమునకు పెట్టి మిగతా వాటిని చేతిలో పెట్టుకుని భుక్తాయాసంతో సాయంకాల సమయమున తిరిగి కైలాసమునకు చేరుకొనెను. అక్కడే ఉన్న తల్లిదండ్రులకు నమస్కరించ తలచి సాష్టాంగ నమస్కారం చేయడానికి ప్రయత్నించగా తాను ఎక్కువగా ఆరగించడం వల్ల వంగడానికి తన శరీరము సహకరించక పోవడంతో ఇబ్బంది పడడం చూసి శివుని శిరస్సు మీద ఉన్న చంద్రుడు వికటముగా నవ్వెను. అంత రాజదృష్టి సోకితే రాయి అయినా పగులును అనే సామెత నిజమగునట్టు గజాననుడి పొట్ట పగిలి అందులో ఉన్న కుడుములు ఆ ప్రదేశం మెత్తం దొర్లి గణేషుడు చనిపోయాడు. అపుడు పార్వతి పుత్రుని మరణము చూసి తట్టుకొనలేక ఓరి పాపాత్ముడా నీదృష్టి వల్ల నా కుమారుడు మరణించినాడు కావున ఇకపై నిన్ను చూసిన వారు పాపాత్ములై నీలాపనిందలు పొందుతురుగాక అని శపించెను.

## ఋషీపత్నులకు నీలాపనిందలు కలుగుట

ఆదేరోజున సప్తమహర్షులు యజ్ఞము చేయిచు తమ భార్యలతో అగ్ని ప్రదక్షణము చేస్తున్నారు. ఋషి పత్నులను చూసి అగ్నిదేవుడు మోహించి శాపభయముతో క్షీణించసాగెను. ఇది గ్రహించిన అగ్నిదేవుని భార్య స్వాహాదేవి అరుంధతి రూపము తప్ప తక్కిన ఆరుగురి రూపములను తానే దాల్చి పతికి సేవ చేయిచుండెను . ఇది చూసిన ఋషులు తమ భార్యలనుకుని అనుమానించి వారిని విడిచిపెట్టిరి. ఇది విన్న బ్రహ్మ మొత్తము తన దివ్య నేత్రముతో గ్రహించి ఓయి ఋషి

పుంగవులారా ఆరోజు అగ్ని దేవునికి సేవించిన వారు మీ భార్యలు కారు అని జరిగినదంతా చెప్పి వారిని సమాధాన పరిచి ఇదంతా వారు చంద్రుని చూడటం వల్లే వచ్చిందని తెలిపెను. దీనికి తగిన మార్గము అన్వేషించుటకు బ్రహ్మాది దేవతలు కైలాసానికి వెళ్ళి ఉమా మహేశ్వరులను సేవించి,మృతుడై పడి ఉన్న గణేషున్ని బ్రతికించి జరిగినది తెలిపి తగు శాపమును ఉపసంహరింపమని ప్రార్ధించెను.అంత పార్వతి గణేశున్ని ముద్దాడి ఏరోజున విఘ్నేశ్వరుని చూసి చంద్రుడు నవ్వెనో ఆరోజు తప్ప మిగిలిన రోజులలో చంద్రున్ని చూసినా ఏమీ కాదు అని శాప విమోచనం చెప్పెను. బ్రహ్మాది దేవతలు సంతోషించి తమ ఇళ్ళకు చేరుకొని భాద్రపద శుద్ధ చతుర్ధినాడు చంద్రున్ని చూడకుండా జాగర్తగా ఉండిరి. ఇలా కొంత కాలము గడిచెను...

## శమంతక మణోపాఖ్యానము (శమంతకమణి కధ)

ద్వాపర యుగమున ఒక నాడు ద్వారకాదీశుడైన శ్రీకృష్ణుని చూడటానికై నారదుడు వచ్చి దర్శించి ఇద్దరూ ప్రియ సంభాషణలు మాట్లాడుకొనుచుండగా సాయంత్రము అయ్యెను.ఆ రోజు వినాయక చతుర్ధి కావున పార్వతి శాపముచే చంద్రున్ని చూడ రాదు కనుక తాను ఇంటికి వెళెదనని అపుడు జరిగిన వృత్తాంతము మెత్తము చెప్పి నారదుడు స్వర్గ లోకమునకు వెళ్లెను.ఇది తెలుసుకుని శ్రీ కృష్ణుడు ఈరోజు ఎవరూ చంద్రున్ని చూడరాదని చాటింపు వేయించాడు.కృష్ణుడుకు పాలు అంటే ఇష్టము కావున వాటిపై మనసుపుట్టి గోశాలకు వెళ్ళి పాలు పిదుకుతూ పాలలో చంద్రుని ప్రతిబింబము చూసి అహా నాకెట్టి అపనింద రానున్నదో కదా అని చింతించెను.

కొన్నాళ్ళకు యదువంశ రాజు సత్రాజిత్తు సూర్యుని ఉపాసించి శమంతకమనే పేరుగల మణిని సంపాదించి,ద్వారకా నగరంలో ఉన్న శ్రీకృష్ణున్ని సందర్శించగా అతన్ని శ్రీకృష్ణుడు సాదరంగా ఆహ్వానించి మర్యాద చేసి ఈ మణిని మన రాజుకు ఇమ్మని అడిగెను.అంత సత్రాజిత్తు రోజుకు ఎనిమిది బారువుల బంగారుమినిచ్చే ఈ మణిని నేనవ్వరికి ఇవ్వనని తిరస్కరించాడు.దీనీతొ కృష్ణుడు సరే నీ ఇష్టం అని ఊరుకున్నాడు. ఇలా కొన్ని రోజులు గడవగా ఒక రోజు సత్రాజిత్తు తమ్ముడు ప్రసేనుడు శమంతకమణిని మెడలో ధరించి అడవికి వేటకు వెళ్ళగా, ఒక సింహం మెడలోని ఆ మణిని చూసి మాంసపు ముద్ద అని భ్రమపడి అతనిని చంపి మణిని నోట కరుచుకు పోవుచుండగా, ఒక మగ ఎలుగుబంటి ఆ సింహముతో పోరాడి ఆమణిని తీసుకుని కొండ గుహలోని తొట్టెలో ఆడుకుంటున్న తన కూతురైన జాంబవతికి ఆట వస్తువుగా ఇచ్చెను.

మరునాడు సత్రాజిత్తు తమ్ముడు మరణవార్త విని కొపంతో ఆ రోజు శ్రీ కృష్ణుడికి మణి ఇవ్వలేదని ఈ రోజు నా తమ్ముడిని చంపి మణిని తస్కరించాడని నగరమంతా చాటింపు వేయించాడు.అది విన్న శ్రీ కృష్ణుడు భాదపడి అయ్యో ఆ రోజు పాలలో చంద్రుని చూచినందుకే కదా ఇటువంటి నీలాపనిందనలు అని అనుకొని ఈ అభియోగమును తొలగించు కొనుటకు భంధుసమేతుడై అడవికి వెళ్ళి వెతుకుచుండెను.పలుచోట్ల గాలించగా ఒకచోట ప్రసేనుని మృతదేహము,సింహము కాలి జాడలు, ఎలుగుబంటి పాదముల గుర్తులు కనిపించెను.ఆ పాదముల గుర్తులను బట్టి కొంత దూరము వెళ్ళగా ఒక పర్వత గుహ ద్వారము దగ్గర అగి తన పరివారమును అక్కడే ఉండమని చెప్పి శ్రీ కృష్ణుడు లోపలికి వెళ్ళి అక్కడ బాలిక ఉయ్యాలకు కట్టబడి ఉన్న మణిని చూసి తీసుకు వెళ్ళడానికి ప్రయత్నించెను. అది చూసిన జాంబవతి ఎవరో ఒక వింత మనిషి వచ్చాడంటూ కేకలు వెయ్యసాగెను.అంత కోపావేశుడైన ఆబాలిక తండ్రి జాంబవంతుడు శ్రీకృష్ణుడుపై పడి గోళ్ళతో గిచ్చి, కోరలతో రక్కి అరుచుచు కృష్ణున్ని చంపడానికి ప్రయత్నించెను.అంత వాసుదేవుడు అతన్ని పడద్రోచి చెట్లుతోనూ,రాళ్ళతోనూ,చివరికి ముష్టి ఘాతాలతోనూ ఇరవై ఎనిమిది రోజులు రాత్రీ, పగలూ యద్ధం చేసారు.దీనితో జాంబవంతుడు అలసి,క్షీణించి దేహమంతా దెబ్బలతో తనతో ఇట్లా యిద్ధము చేసి తన బలమంతా హరించిన పురుషుడు త్రేతా యుగమున రావణ సంహారి అయిన శ్రీరామ చంద్రుడుగా భావించి నమస్కరించి దేవ దేవా భక్త జనపాలకా నీవు అలనాడు రావణాది రాక్షస సంహారముకై అవతరించిన శ్రీరామచంద్రుని గా నేను గుర్తించినాను. అపుడు నీవు నా మీద ప్రేమతో వరము కోరుకొమ్మని అడగగా నేను భుద్ది మాంద్యముతో

www.andhrabulletin.com

మీతో  ద్వంద యుద్ధము చేయ వలననే  వరము  కోరుకుంటిని.  అది కాలాంతమున జరగగలదని మీరు శెలవిచ్చిరి.  అప్పటి నుండి మీ నామ స్మరణ చేస్తూ  కాలం గడుపుతున్నాను.ఇంత కాలానికి తమరు నా  గృహముకు వచ్చి  నా కోరికను తీర్చినారు. అని  పరిపరి విధములుగా  స్తుతించి స్వామీ మీతో యుద్ధము కారణముగా నాశరీరము అంతా గాయములతో భాధపడుచున్నాను నన్ను ఈ భాధలనుండి విముక్తున్ని చెయ్యమని ప్రార్ధించెను.అంత  శ్రీకృష్ణుడు జాంబవంతున్ని వాత్యల్యంతో  నిమరగా అతడి భాదలన్నీ పోయి పూర్వ శరీరాన్ని పొందాడు. కృష్ణుడు జాంబవంతుడికి జరిగిన వృత్తాంతము అంతా చెప్పి మణి ఇమ్మని  కోరగా స్వామీ ఈమణితో నా పుత్రికను కూడా స్వీకరించి నన్ను ధన్యున్ని చెయ్యమని కోరెను.దీనికి శ్రీకృష్ణుడు  అంగీకరించి మణితో పాటు  జాంబవతిని కూడా తీసుకుని గుహ బయట తన కోసం ఎదురుచూస్తున్న పరివారముకు జరిగినది వివరించి సత్రాజిత్తు దగ్గరికి వెళ్ళి ఈ వృంత్తాంతమంతా చెప్పగా అంత సత్రాజిత్తు  అయ్యో తమరిపై నేను తీవ్ర అభియోగము మోపానని  అని భాద పడి మణితో పాటు తన కుమార్తె అయిన సత్యభామను కూడా స్వీకరించమని  కోరెను.అంత  శ్రీకృష్ణుడు మణి నాకొద్దని ఒక శుభముహూర్త మున జాంబవతీ,  సత్యభామలిద్దరినీ వివాహమాడెను.

ఈ వివామమునకు వచ్చిన దేవతలు,మునులు శ్రీకృష్ణున్ని  స్తుతించి స్వామీ మీరు తగిన  సమర్ధులు కనుక మీ మీద వచ్చిన అపనిందను పోగొట్టుగోగలిగారు.మరి మాలాంటి సామాన్యులు గతి ఏమని  ప్రార్ధించగా శ్రీకృష్ణుడు దయాహృదయుడై ఎవరైతే భాద్రపద శుద్ధ చతుర్ధి నాడు  యాధావిదిగా వినాయకుని పూజించి ఈ శమంతకమణి  కధను చదివినగానీ,వినిగానీ అక్షింతలు  తలపై  చల్లుకుంటారో  వారికి చంద్రున్ని  చూసిననూ ఎటువంటి ప్రమాదము ఉండదని  అని చెప్పెను. అంత దేవతలు,  మునులు,  జనులు  సంతోషముతో  తమ తమ ఇళ్ళకు  చేరి  ప్రతీ సంత్సరమూ భాద్రపద శుద్ధ చతుర్ధి నాడు తమ స్ధాయికి తగ్గట్టుగా గణపతిని పూజించి తమ సుఖముగా జీవించుచుండిరని సూతుడు  శౌనకాది  మహా  మునులకు వినిపించి అక్కడే ఉన్న ధర్మరాజుతో నువ్వు కూడా ఇదే ప్రకారముగా గణపతిని పూజిస్తే  తప్పక  నీకు జయం  కలుగుతుంది. తిరిగి  నీ రాజ్యం  నీకు దక్కుతుంది. దీన్ని ఎంతో మంది భక్తితో ఆచరించారు. ఈ వ్రత  ప్రభావముచే దమయంతి నలుని,  శ్రీ కృష్ణుడు జాంబవతిని  పొందారు.ఇంద్రుడు వృత్తాసురున్ని  సంహరించాడు. రావణుడు  సీతను  అపహరించినపుడు రాముడు ఈ వ్రతం ఆచరించి సీతను  తిరిగి పొందాడు.  భగీరధుడు  గంగను తేవడానికి, దేవాసురులు  అమృతాన్ని పుట్టించడానికి ఈ గణనాధ వ్రతాన్ని అచరించారు.

మనస్సులో తలచిన  కార్యాలను  నెరవేరుస్తాడు కనుక గణపతిని  సిద్ధి  వినాయకుడు  అంటారు.  ఈ గణపతిని విద్య ప్రారంభించేటప్పుడు పూజిస్తే చక్కటి విద్యను పొందుతారు.భర్తను కోరి పూజించే  వారికి చక్కని  భర్త  లభిస్తాడు. విధవలు పూజిస్తే మరు జన్మలో వైధవ్యం రాదు.

గజాననుడు జన్మించినది  భాద్రపద శుదశుద్ధ  చతుర్ధి,  గణాధిపతి  అయునది  కూడా అదేరోజు. అందుకే భాద్ర పద శుద్ధ చతుర్ధినాడు  బ్రాహ్మణ,క్షత్రియ, వైశ్య,శూద్రులనే నాలుగు  వర్ణాలవారు,  స్త్రీలు  పిల్లలూ  అందరూ  ఈ వ్రతాన్ని యధావిధిగా చేసుకొని తమ  తమ కోరికలను  నెరవేర్చు కొనగలరు.  అని చెప్పాడు  సూతుడు.  అప్పుడు ధర్మరాజు  విధి ప్రకారముగా గణపతిని పూజించి సకలైశ్వర్యాలనూ,రాజ్యాన్ని పొంది  సుఖంగా జీవించాడు.

ఇది శ్రీ స్కాందపురాణములోని ఉమామహేశ్వర సంవాదమునందలి వినాయకవ్రత కల్పము.

సర్వేజనా సుఖినో భవంతు..

ఓం శాంతి: ఓం శాంతి: ఓం శాంతి:

గమనిక – అందరూ సులభంగా అర్ధం చేసుకోవడాని కధను సరళమైన భాషలో అనువందించినాము గమనించగలరు.

www.andhrabulletin.com

## శ్రీ విఘ్నేశ్వర అష్టోత్తర శతనామ స్తోత్రమ్

శ్లో॥ వినాయకో విఘ్నరాజో గౌరీపుత్రో గణేశ్వర: ।
స్కన్దాగ్రజో వ్యయ: పూతో దక్షో ధ్యక్షో ద్విజప్రియ: ॥

శ్లో॥ అగ్ని గర్భచ్ఛిదిన్ద్ర శ్రీప్రదో వాణీప్రదో వ్యయం ।
సర్వసిద్ధి ప్రదశ్శర్వ తనయ శ్శర్వరీప్రియ: ॥

శ్లో॥ సర్వాత్మక స్సృష్టికర్తా దేవో నేకార్చితశ్శివ: ।
శుద్ధో బుద్ధిప్రియశ్శాన్తో బ్రహ్మచారీ గజానన:

శ్లో॥ ద్వైమాత్రేయో మునిస్తుత్యో భక్తవిఘ్న విరాశన: ।
ఏకదన్త శ్చతుర్బాహుశ్చతురశ్శక్తి సంయుత: ॥

శ్లో॥ లమ్బోదర శూర్పకర్ణో హరిర్బ్రహ్మ విదుత్తమ: ।
కాలోగ్రహపతి: కామీ సోమసూరాగ్నిలోచన: ॥

శ్లో॥ పాశాంకుశధరశ్చణ్డో గుణాతీతో నిరంజన: ।
అకల్మషస్స్వయం సిద్ధం సిద్దార్చిత పదాంబుజ ॥

శ్లో॥ బీజపూర ఫలాసక్తో వరదశ్శాశ్వత: కృతీ ।
ద్విజప్రియో వీతభయోగదీ చక్రీక్షుచాపధృత్ ॥

శ్లో॥ శ్రీదోజుత్పలకర: శ్రీపతి స్తుతి హర్షిత: ।
కూలాద్రిభేత్తా జటిల: కలికల్మష నాశన: ॥

శ్లో॥ చంద్ర చూడామణి: కాన్త పాపహరీ సమాహిత: ।
ఆశ్రిత శ్రీకరస్సౌమ్యో భక్త వాంఛిత దాయక: ॥

శ్లో॥ శాన్త: కైవల్యపుఖద: సచ్చిదానన్ద విగ్రహ: ।
జ్ఞానీ దయాయుతో దాన్తో బ్రహ్మదేష వివర్జితం: ॥

శ్లో॥ ప్రమత్త దైత్యభయద: శ్రీకంఠో విబుధేశ్వర: ।
రమార్చితో విధిర్నాగరాజ యజ్ఞోపవీతవాన్: ॥

శ్లో॥ స్థూలకంఠ స్వయంకర్తా సామఘోషప్రియ: పర: ।
స్థూలతుణ్డో గ్రణీర్ధీరో వాగీశస్సిద్దిదాయక: ॥

శ్లో॥ దూర్వా బిల్వప్రియో వ్యక్తమూర్తి రుద్భుతమూర్తి మాన్ ।
శైలేంద్ర తనుజోత్సంగ ఖేలనోత్సుకమానస: ॥

శ్లో॥ స్వలావణ్య సుధాసార జితమన్మథ విగ్రహ: ।
సమస్త జగదాధారో మాయీ మూషికవాహన: ॥

శ్లో॥ హృష్టస్తుష్ట: ప్రసన్నాత్మా సరవసిద్ధి ప్రదాయక: ।
అష్టోత్తర శతనైవం నామ్నాం విఘ్నేశ్వరం విభుమ్ ॥

శ్లో॥ తుషాంటవ శంకర: పుత్రం త్రిపురం హన్తుముగ
య: పూజయేదనేనైవ భక్త్యా సిద్ధి వినాయకమ్ ॥

శ్లో॥ దూర్వాదళై: బిల్వపత్రై: పుష్పైర్వా చన్దనాక్షతై: ।
సర్వన్కామానవాప్నోతి సర్వవిఘ్నై: ప్రముచ్యతే ॥

www.andhrabulletin.com



**Tags:**

**Vinayaka Vratha Kalpam,Vinayaka Katha in Telugu, Vinayaka Vratha Kalpam Free Downlode,Vinayaka Vratha Puja, Vinyaka Puja Vidhanam,Ganapathi Puja,Vinayaka Chavithi 2010**